నవభూమి
www.navabhoomi.in
6 | హైదరాబాద్
బుధవారం
07 । మే.2025

# ఎంసిపిఐయు వ్యవస్థాపకులు ఓంకార్ శతజయంతి ఉత్సవ పోస్టర్ల ఆవిష్కరణ

**మిర్యాలగూడ నవభూమి మే 6:-** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు పీడిత ప్రజల, ఎంసిపిఐయు వ్యవస్థాపక నేత అమరజీవి మద్ది కాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ మిర్యాలగూడలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలోటీ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కులమట్టయ్య, నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి, ధీరావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలం ఏపూరి గ్రామంలో జన్మించిన ఓంకార్ శత జయంతి ఉత్సవాలు మే 12న వరంగల్ జిల్లా వాచాపూర్ లో ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఓంకార్ పాత్ర అమోఘమైనదన్నారు. మే 12న మచ్చాపూర్ లో జరిగే మద్దికాయల ఓంకార్ శతజయంతి వారోత్సవాల ప్రారంభ సభను జయప్రదం చేయాలన్నారు. మే 12న ఉదయం 11 గంటలకు ఓంకార్ జన్మస్థలమైన జ్యోతి తీసుకొని నర్సంపేటకు వెళ్లి అక్కడ నుండి శతజయంతి వారోత్సవాల ప్రారంభ సభ జరుగుతున్న సభ స్థలానికి జ్యోతి అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని



విజయవంతం చేయాలని ఎంసిపిఐయు నల్గొండ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో జ్యోతి, కిరణ్, ఇమ్మానియేల్, రవి, వీరన్న, సందీప్, శారద, సాలమ్మ, శ్రీను నాయక్, మచ్చ సైదులు, దోరేపల్లి కాశయ్య రమేష్ జానకిరాములు పాల్గొన్నారు.

# స్థాయికి తగని ముఖ్యమంత్రి వ్యాఖ్యలు :టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్



**మహబూబాబాద్ టౌన్ మే 06, నవభూమి ప్రతినిధి:** ఉద్యోగులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తన హోదాకు తగవని, అవగాహనా రాహిత్యంతో అర్థరహితంగా ఉన్నాయని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ అన్నారు. స్థానిక బాలికొన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించమని రాష్ట్రానికి పెద్ద దిక్కుగా ఉండే ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని కోరడం సహజమని అయితే పరిష్కరించాలి లేదంటే సానుకూలంగా స్పందించి చర్చించాలని అంతే కాని అసహనంతో మాట్లాడడం సరికాదని అన్నారు. ఏ సంక్షేమ పథకాన్ని ఆపి మీకు ఇవ్వమంటారో చెప్పండని ఉద్యోగులను ప్రశ్నించడం ఆయన అవగాహన రాహిత్యాన్ని సూచిస్తుందని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కూడా మొదట ప్రజల్లో భాగమనే అవగాహన లేకుండా ఉద్యోగులను, ప్రజలను వేరు చేసి మాట్లాడారని, ఉద్యోగుల మీద ప్రజల్లో శత్రుపూరిత వైఖరిని ఏర్పాటు చేసేలా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను మాత్రమే అమలు చేయమని ఉద్యోగులు అడుగుతున్నారు తప్ప గొంతెమ్మ కోర్కెలు, కొత్త డిమాండ్లు ఏం లేవని అన్నారు. ఇచ్చిన వాగ్దానాలు ఆరు నెలల్లో అమలు చేస్తామని హామీనిచ్చి సంవత్సరంన్నర గడిచినా ఎందుకు అమలు చేయలేదో ముఖ్యమంత్రి సమాధానం చెప్పకుండా ప్రతిపక్షాల ఉచ్చులో ఉద్యోగులు పడొద్దని రాజకీయం చేయడం సమంజసం కాదని అన్నారు. ఉద్యోగుల పైకి ప్రజలను ఉసిగొల్పి తాత్కాలికంగా జాప్యం చేయవచ్చేమో కానీ ఐక్యతను దెబ్బతీయలేరని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో నాయకులు సి.హెచ్ శ్రీనివాస్ దార్ల.సునీల్,రమేష్,విష్ణు వీరేందర్ లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇనుగుర్తి, గార్ల సమ్మర్ క్యాంపులకు క్రీడా సామగ్రి పంపిణీ




**మహబూబాబాద్, మే 6, నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపుల కోసం 33 జిల్లాలకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఇనుగుర్తి సమ్మర్ క్యాంపుకు వాలీబాల్, గార్ల సమ్మర్ క్యాంపుకు బాస్కెట్ బాల్ స్పోర్ట్స్ మెటీరియల్‌ను క్యాంప్ ఇంచార్జ్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సేవలు, క్రీడా శాఖ అధికారి జ్యోతి, క్యాంప్ ఇంచార్జ్‌లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యూపీఎస్సీ సీస్యాట్ 2026 కోసం మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

**మహబూబాబాద్, మే 6, నవభూమి ప్రతినిధి:** తెలంగాణ మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ ద్వారా యూపీఎస్సీ సీస్యాట్ 2026 పరీక్ష కోసం 2025,26 విద్యా సంవత్సరానికి రాష్ట్రానికి చెందిన 100 మంది మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనారిటీ శాఖ అధికారి బి. శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు అర్హులవుతారు. రిజర్వేషన్ల నియమాలను అనుసరిస్తూ మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్ని రిజర్వ్ కేటగిరీల్లో వికలాంగులకు 5 శాతం సీట్లు కేటాయించబడతాయని వివరించారు. అభ్యర్థుల తల్లిదండ్రులు లేదా సంరక్షకుల వార్షిక ఆదాయం రూ.5 లక్షలకు మించకూడదని, హైదరాబాదులోని స్టడీ సర్కిల్‌లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులు మాత్రమే ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికననే ఉంటుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి సాధారణ లేదా ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీ అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా వెబ్‌సైటులో మే 1, 2025 నుండి మే 24, 2025 వరకు సమర్పించవచ్చని తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్ (ప్రవేశ పరీక్ష) జూన్ 5, 2025న ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించబడుతుందని వెల్లడించారు. ఇతర వివరాల కోసం కార్యాలయ సమయాల్లో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్య 040-23236112 నంబరుకు సంప్రదించవచ్చని సూచించారు. అర్హత కలిగిన ఆసక్తి ఉన్న మైనారిటీ విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# జాతీయ రహదారిపై కారును ఢీకొన్న ఇసుక లారీ



**కాటారం,మే 6 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం - భూపాలపల్లి జాతీయ రహదారి 353 (సి) పై మంగళవారం రోజున ఘోర రోడ్ ప్రమాదం చోటు చేసుకుంది. రహదారి పై వెళ్తున్న కారును ఇసుక లారీ బలంగా ఢీ కొట్టడంతో కారు పూర్తిగా ధ్వంసమైంది. కారును ఇసుక లారీ ఢీ కొన్న ప్రదేశంలో భయాందోళన వాతావరణం ఏర్పడింది. ప్రయాణికులు,వాహన దారులు భయాందోళనలకు గురయ్యారు. కారులో ఉన్న వ్యక్తులకు తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు,ప్రయాణికులు తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సివుంది.

# అంబేద్కర్ కొందరివాడు కాదు అందరి వాడు

◆ స్వతంత్రాన్ని తెచ్చిన పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్‌నే జై భీమ్ జై బాపు జై సంవిధాన్ మంగపేట మండల ఇంచార్జి గుమ్మడి సోమయ్య

**మంగపేట, మే 06(నవభూమి ):** అంబేద్కర్ కొందరివాడు కాదు అందరి వాడు అని జై భీమ్ జై బాపు జై సంవిధాన్ మంగపేట మండల ఇంచార్జి గుమ్మడి సోమయ్య అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు మంగళవారం మంగపేట మండలంలోని మల్లూరు, కొత్త మల్లూరు, రమణక్కపేట గ్రామాలలో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్, మాటూరు నరసింహారావు, ఇందారపు లక్ష్మణరావు గార్లు జెండా ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల ఇంచార్జ్ గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కీలక పాత్ర పోషించింది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించి, భారత మాత నుదుటిన తిలకం దిద్దిన పోరాట వీరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అని, కాంగ్రెస్ పార్టీ కేవలం దేశానికి స్వాతంత్ర్యం కోసమే కాంగ్రెస్ పార్టీ సమూహం ఏర్పడిందని అన్నారు. అలాగే బాపు గాంధీజీ భారత దేశానికి స్వాతంత్ర్యం కోసం అహింస అనే ఆయుధాన్ని ఎంచుకొని పోరాటం చేసి స్వాతంత్ర్యం వచ్చేదాకా పోరాటం చేశాడని, అలాగే స్వాతంత్ర్యం వచ్చాక భారతదేశానికి అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిపి, అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించడంలో కీలక పాత్ర పోషించింది కాంగ్రెస్ పార్టీ అని, అంబేద్కర్ గారికి రాజ్యంగా బాధ్యతలు ఇచ్చి అతి పెద్ద రాజ్యంగాన్ని నిర్మించే స్వేచ్ఛను కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. 1950 జనవరి 26 నుండి భారత దేశానికి రాజ్యాంగం అమలులోకి వచ్చింది అని అన్నారు. భారత దేశాన్ని సర్వ సత్తాక, సార్వభౌమాధికార, గణతంత్ర రాజ్యంగా ప్రకటించుకున్నాం అని, అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ భారతదేశం రాజ్యాంగం యొక్క హక్కు అని అన్నారు. అలాగే తల్లి సోనియమ్మ తెలంగాణ ప్రజల ఆకాంక్ష వలన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది అని, అప్పటినుండి దొరల పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పులకోబిలోకి వెళ్ళిందని, రాష్ట్రంలో ఉద్యాగ అవకాశాలు లేక, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ సమస్య పరిగిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే 58000 ఉద్యగాలు ఇచ్చి యువతకు భవిష్యత్తు కల్పించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెట్టే ప్రతి పథకం పేదల అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు.



ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు 2 లక్షల పంట రుణమాఫీ, భూమి ఉన్న వారికి రైతు భరోసా ద్వారా 12000 రూపాయలు పెట్టుబడి సాయం, అలాగే భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి 12000 రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా, పేదలకు రేషన్ కార్డులు పంపిణీ, రాజీవ్ యువ వికాసం ద్వారా 5 లక్షల యువతకు బ్యాంకులతో కలిసి సబ్సిడీ రుణాలు, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం అని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రజలందరికీ అత్యున్నత పథకాలతో పేదల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తుంది అన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలకు కడుపునిండా భోజనం పెట్టడమే లక్ష్యంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టినం అని అన్నారు. అలాగే ఇటీవల వచ్చిన అకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన రైతులకు కూడా నష్ట పరిహారం అందిస్తాం అని, రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులందరికీ అండగా సీతక్క ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో.. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి గారితో పాటు, ఏటూరునాగారం మండల ఇంచార్జ్ పూజారి సురేందర్ బాబు, మంగపేట మండలం లోని జిల్లా నాయకులు, మండల నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**పాలకుర్తి నవభూమి మే 06 :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం కేంద్రంలోని వావిలాల గ్రామంలో ఎఫ్ఎపీఎస్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించి,వారి నుంచి నేరుగా సమాచారం తెలుసుకున్నారు. ఈ తనిఖీ సమయంలో అక్కడ ఉన్న రైతులు ఎమ్మెల్యేకి తమ సమస్యలను తెలియజేశారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆలస్యం అవుతున్నదని,మిల్లులకు ధాన్యం తరలించడానికి అవసరమైన లారీలు అందుబాటులో లేవని వారు చెప్పారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తక్షణమే జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాతో ఫోన్ ద్వారా మాట్లాడి పరిస్థితిని వివరించారు. వెంటనే తగిన చర్యలు తీసుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..రైతుల కష్టం వృథా కాకూడదని,ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,లాజిస్టిక్స్ సమస్యల వల్ల రైతులు ఇబ్బంది పడకూడదని,అందుకే నేను వ్యక్తిగతంగా కలెక్టర్ గారితో మాట్లాడి, సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నానని,వర్షాల పరిస్థితి దృష్టిలో ఉంచుకుని రైతులు అప్రమత్తంగా ఉండాలని,ధాన్యాన్ని తడి కాకుండా కాపాడుకోవడం అవసరమని,కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు



మెరుగ్గా ఉండేలా అధికారులను ఆదేశించానని,అదనంగా వారు అధికారులను ఆలస్యం లేకుండా, ఖచ్చితమైన పద్ధతిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని,రైతులు ఎటువంటి అవినీతిని సహించవద్దని,ఏదైనా సమస్య ఎదురైతే తాను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ తనిఖీతో గ్రామస్థుల్లో, రైతుల్లో విశ్వాసం పెరిగిందని,ప్రజా ప్రతినిధిగా ప్రజల పక్షాన నిలబడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు తదితర సీనియర్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# సదస్సులతో భూసమస్యలపైన అవగాహన

◆ భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ఉచితంగా దరఖాస్తులు సమర్పించవచ్చు :జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి మే 06 :** భూసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వ హిస్తున్నట్లు ఈయొక్క అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. భూభారతి చట్టం అమలులో భాగంగా..రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పైలెట్ ప్రాజెక్టుగా స్టేషన్ ఘనపూర్ మండలం ఎంపికైన విషయం విధితమేనన్నారు. ఈనేపథ్యంలో మంగళవారం ఘనపూర్ మండలంరాఘవా పూర్ థానేదార్ పల్లిలో జరుగుతున్న రెవెన్యూ సదస్సుల నిర్వహణ తీరును అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్తో కలిసి కలెక్టర్ స్వయంగా పరిశీలించారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం అమలులో భాగంగా భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .భూసమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు సమర్పించా లన్నారు. గతంలో ప్రజలు తహసీల్దార్,ఆర్డీఓ కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని,కానీ ఇప్పుడు అధికారులే స్వయంగా గ్రామాలకు వచ్చి ప్రజల సమస్యలను స్వీకరిస్తున్నారని తెలిపారు. ఈసదస్సుల ద్వారా రెవిన్యూ అధికారులకు క్షేత్రస్థాయిలో ఎవరెవరికి ఎలాంటి భూ సమస్యలు ఉన్నాయోనని తెలుసుకునే అవగాహన వస్తుందన్నారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి, వేరిఫికేషన్ ద్వారా అర్హతను నిర్ధారించిన తర్వాత వారికి సంబంధిత ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు. ఈరెవెన్యూ సదస్సులో దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా స్వీకరించబడతాయని,



ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉదయం 9 :00 గంటల నుంచి సాయంత్రం 4:00గంటల వరకు అధికారులుగ్రామాల్లోనే అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అందరూ దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించా లన్నారు. ఫారమ్ నింపడంలో ఎలాంటి సందేహాలు ఉంటే,సహాయం కోసం ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసు కున్నారు. ఇప్పటికే అన్ని మండలాల్లో భూ భారతి చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ఈరెవెన్యూ సదస్సుల్లో భూరికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు భూస్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూసమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టాపాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీక రించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూసమస్యలకు సంబంధించినదరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి,నిర్దేశిత గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వ పరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. పైలెట్ మండలంలోని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని మిగతా అన్నిమండలాలలో జూన్ మొదటి వారంలో రెవెన్యూ గ్రామాలవారీగా సదస్సులు నిర్వ హిస్తామన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా చూడాలన్నారు. భూసంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈకార్య క్రమంలో స్పెషల్డిప్యూటీ కలెక్టర్లు ఆర్డీఓలు, తహసీల్దార్లు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాపాక

## బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ



**పాలకుర్తి నవభూమి మే 06 :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెందిన,కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంకురి చిన్న నర్సయ్య సోమవారం సాయంత్రం అనారోగ్యంతో మరణించగా, విషయం తెలుసుకున్న పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మంగళవారం మృతుడి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి, కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ వంగల అశోక్, సీనియర్ నాయకులు రాపాక రవి, గోలి ఐలయ్య, శివరాత్రి కొమురయ్య,వంగల పరశు రాములు, నాందేటి ఎల్లయ్య, యూత్ నాయకులు బత్తిని అశోక్ గౌడ్, జోగు అంజి తదితరులు పాల్గొన్నారు.

# చౌక ధరల దుకాణం(రేషన్) వినియోగదారులకు సకాలంలో సరుకులందించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మే 06 :** చౌక ధరల దుకాణాల ద్వారా వినియోగ దారులకు సకాలంలో సరుకులను పార దర్శకంగా అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదే శించారు. మంగళవారం జిల్లాలోనిఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గ పరిధిలో చౌక ధరల దుకాణాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్తో కలిసి కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రజలకు పారదర్శ కంగా రేషన్ అందుతుందా? పంపిణీపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారా? లేదా? అనే విషయాన్ని క్షేత్రస్థాయిలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. దుకాణంలో నిర్వహించే స్టాక్ నిల్వలను పరిశీలించి, స్టాక్ తెలిపే బోర్డులు,బయోమెట్రిక్ ఈపాస్ య%శీ%త్రాలను రిజిస్ట్రేషన్ ప్రకారం ఓపెనింగ్ బ్యాలెన్స్, క్లోజింగ్ బ్యాలెన్స్ ఉన్నాయా? లేదా? అని ఆరా తీశారు ఎంత మంది లబ్ధి దారులు వచ్చారని వివరాలను అక్కడి అధికారులను, డీలర్లను అడిగి తెలుసు కున్నారు. బియ్యం నాణ్యతను పర్యవేక్షించి, రేషన్ అమలుతీరును పరిశీలించారు. లబ్ధి దారులకు సకాలంలో రేషన్ బియ్యాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకన్న, ఇతర సంబంధిత అధికారులు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి ఆర్టీసీ బస్టాండ్‌ను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి

**పాలకుర్తి నవభూమి మే 06 :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గల ఆర్టీసీ బస్టాండ్‌ను నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే బస్టాండ్‌లో ఉన్న వాస్తవ పరిస్థితులను పరిశీలించి, బస్టాండ్ పరిసరాలను సందర్శించారు. అనంతరం ప్రయాణికులతో ముఖాముఖి మాట్లాడి, ప్రయాణీకులు ఎదుర్కొంటున్న సౌకర్యాల లోపాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు తాగునీరు సౌకర్యం లేకపోవడాన్ని, భద్రతా పరికరాలు లేకుండటాన్ని, కాంపౌండ్ వాల్ లేదంటూ గోడులేని స్థితిని ఎమ్మెల్యే వివరించారు. ఈ సమస్య పై ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి స్పందించి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణించేందుకు బస్టాండ్‌లో తగిన సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకుంటామని, త్వరలోనే పాలకుర్తి ఆర్టీసీ బస్టాండ్‌లో తాగునీటి సౌకర్యం, సీసీ కెమెరాలు, కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడతాం అని స్పష్టం చేశారు. అలాగే, బస్టాండ్ పరిసరాల్లో పారిశుధ్య పరిరక్షణకూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రయాణికుల సౌకర్యమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, ప్రజల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి,పాలకుర్తి మాజీ సర్పంచ్ యాకాంతరావు,పాలకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కమ్మగాని నాగన్న,సీనియర్ నాయకులు పెనుగొండ రమేష్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్,గోనె మహేందర్ రెడ్డి,నలమాస రమేష్,స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## శమశక్తి అవార్డు గ్రహీత నాగయ్యను సన్మానించిన ఎమ్మెల్యే

**మిర్యాలగూడ నవభూమి మే 6:-** మే డే సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేత శ్రమశక్తి అవార్డు అందుకున్న కుక్కడం గ్రామానికి చెందిన నూకపంగ నాగయ్యను స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ నాగయ్యకు శాలువా కప్పి అభినందించారు ముున్ముందు కార్మికులకు యాజమాన్యాలకు వారధిగా నిలుస్తూ కార్మికుల పక్షాన పోరాటం చేయమని నాగయ్యకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలిపారు. అవార్డు నాకు దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని నాగయ్య తెలిపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు సామా వెంకన్న, ఎన్ఎస్పి యూనియన్ నాయకులు పరిక వెంకటేశ్వర్లు, డాక్టర్ రాములు, ఆంజనేయులు, మిర్యాలగూడ నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు ఒంటెపాక విక్రం ఎఫ్సీఐ యూనియన్ నాయకులు పాండునాయక్, మాడుగులపల్లి మండల అధ్యక్షుడు షేక్ అఫ్జల్, ఉత్తమ ఫోటోగ్రఫీ నంది అవార్డు గ్రహీత బొంగరాల శ్రీనివాస్ విశాఖ ఇండస్ట్రీ ఐఎన్టియుసి నాయకులు కృష్ణారెడ్డి కందుల శ్రీనివాస్ మిర్యాలగూడ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి బుచ్చిరెడ్డిలు పాల్గొన్నారు.

## కామ్రేడు ఆదూరి పెద్ద లింగయ్యకు విప్లవ జోహార్లు



**గరిడేపల్లి-నవభూమి :**వెలిదండలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఆదూరి పెద్ద లింగయ్య అనారోగ్యంతో మృతి చెందాడు ఆయన మృతదేహంపై సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కార్యదర్శి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య మేకల కనకారావు పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు వారు మాట్లాడుతూ కామ్రేడ్ లింగయ్య చిన్నతనం నుండి కూడా సిపిఐ ఎంఎల్ పార్టీలో అలుపెరగని పోరాటంలో పాల్గొనేవాడు అయినా పార్టీ చెప్పిన పనులను తూచా తప్పకుండా పాటించేవాడని అన్నారు ఈ దేశంలో దున్నేవాడికే భూమి కావాలి పోరాడే వాడిదే ఎర్రజెండా అనే నినాదంతో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలో కొనసాగుతూ తుది శ్వాస విడిచే వరకు పార్టీ ఉద్యమాలలో పాల్గొనేవాడని అన్నారు ఆయన మరణం పార్టీకి తీరని లోటుగా ఎంతో ఉందని అన్నారు ఆయన ఆశయాల కోసం మునుముందుకు పోతామని సమ సమాజ స్థాపన నిర్మించే వరకు నూతన ప్రజాస్వామ్య విప్లవంలో ముందుకు కొనసాగుతామని ప్రతిభనేరు ఆ కామ్రేడ్ కి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్ మాశెట్టి అంజయ్య సిహెచ్ పెద్ద సాంబయ్య చింతమల్ల అంజయ్య ఆదూరి శ్రీను గండు నాగేశ్వరరావు సిహెచ్ లక్ష్మయ్య ఆదోని చిన్న లింగయ్య జీలకర్ర ముత్తయ్య నిమ్మాది బిక్షం వల్లపు దాసు లచ్చయ్య వల్లపు దాసు వెంకటి పోటు మంగమ్మ వృత సువార్త పాల్గొన్నారు.

## బిజెపి నూతన మండల అధ్యక్షుడుగా మేకల రవీందర్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 06 :**మండలంలోని శివ రెడ్డి గూడెం గ్రామానికి చెందిన మేకల రవీందర్ రెడ్డిని నూతన బిజెపి పార్టీ అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు మంగళవారం బిజెపి తెలంగాణ రాష్ట్ర సంస్థగత ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ ,రాష్ట్ర సంస్థ గత ఎన్నికల సహాయ అధికారి గీతా మూర్తి, జిల్లా బిజెపి సం రచన అధికారి జయశ్రీ మండల నూతన అధ్యక్షుడిగా నియమిస్తున్నట్టు నియామక పత్రాన్ని ఆయనకు అందించారు. ఇదే కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడుగా జూలూరు గ్రామానికి చెందిన పల్లెకాడి బసవయ్య ను నియమిస్తున్నట్టు వారు ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న సంస్థ ఎన్నికల కోసం పార్టీని బలోపేతంగా మార్చేందుకు తన వంతుగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. తన నియామకం సహకరించిన జిల్లా బిజెపి అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ ,మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్ ,రాష్ట్ర నాయకులు పడమట జగన్మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు యన్నం శివకుమార్ ,చిక్క కృష్ణ ,సురకంటి రంగారెడ్డి, మేకల చొక్కా రెడ్డికి, ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

### కొత్త చట్టాలు రద్దు అయ్యేంత వరకు ఉద్యమం

### సీఐటియు, ఎఐటియుసి

### రాష్ట్ర నేతలు మల్లేష్, దేవేందర్ రెడ్డి

**మిర్యాలగూడ నవభూమి, మే 6:-** ఈనెల 20న జరిగే దేశవ్యాప్తంగా కార్మికుల సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు డి.మల్లేష్, పల్లా దేవేందర్రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక సీఐటీయు కార్యాలయంలో అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగో లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందని ఆరోపించారు. కనీసం కార్మిక సంఘాల పెట్టుకునే పరిస్థితి లేకుండా పోతుందని, కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకోవాలని కుట్ర చేస్తున్నదని ధ్వజమెత్తారు. కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేసి కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలు తీసుకొస్తున్నారని చెప్పారు. సంఘటిత, అసంఘటిత కార్మికులు కొత్త చట్టాలు రద్దు కోసం పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మికులు ఐక్య ఉద్యమాలు చేసి చట్టాలు, హక్కులు కాపాడుకోవాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, పెంచిన పని గంటలు తగ్గించాలని కోరారు. 20న జరిగే సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల్లో పనిచేసే కార్మికులు స్వచ్ఛందంగా మద్దతు తెలిపి ఉత్పత్తి, రవాణా రంగాన్ని స్తంభింపజేయాలని కోరారు. సమ్మెలో భాగంగా స్థానిక సుందరయ్య పార్క్ నుండి రాజీవ్ చౌక్ వరకు భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నామని కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, నాయకులు పాపిరెడ్డి, రాంచంద్రు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు, ఎండి.సయీద్, బిఆర్ఎస్ కేవి జిల్లా నాయకులు అంజయ్య, టిఎన్టియుసి జిల్లా నాయకులు అంజిబాబు, భవాని బిల్డింగ్ తాపీ వర్కర్స్ యూనియన్ కేశవులు, లింగా నాయక్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు వాడపల్లి రమేష్, విజయలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, నిరంజన్, హైమద్, చోటు పాల్గొన్నారు.



## నల్లగొండ సఖి కేంద్రం పనితీరు, రికార్డులను పరిశీలించిన

# రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఉమాదేవి





**మిర్యాలగూడ నవభూమి మే 6:-** నల్లగొండ జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రం పనితీరును, రికార్డులను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఉమాదేవి మంగళవారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రంను సందర్శించిన అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సఖి కేంద్రంలో అందించే సేవలను తెలుసుకొని సఖీలో విచారణలో ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నామన్నారు. సఖి అందిస్తున్న ఐదు సేవల గురించి కూడా వివరంగా రికార్డులు పరిశీలించారు .సఖిలో ఉన్న బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం కల్పించారు. సఖి కేంద్ర నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సఖి కేంద్రంకి కావలసిన సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తామని హామీ ఇచ్చారు. సఖిలో పనిచేస్తున్న సిబ్బంది హెూం గార్డ్ సర్వీసెస్, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ సర్వీసెస్ వరకు పూర్తిగా ప్రతి ఒక్కరికి ఇది నిర్వహణ గురించి అవగాహన కల్పించారు. ఏ విధంగా సేవలు అందించాలనే విషయాలను వివరించారు . ప్రతి ఒక్క బాధితుల పట్ల మానవత్వ దృక్పథంతోటి వాళ్ళ సమస్యని వాళ్లు పరిష్కరించుకునేలా వాళ్ళని మానసికంగా సిద్ధం చేయాలన్నారు. సమస్యలు సామరస్యంగా పరిష్కరించే విధంగా కౌన్సెలింగ్ సేవలు అందుబాటులో ఉండాలని సూచించారు. బాధితులకి ధైర్యం కల్పిస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ తోడ్పాటును అందించాలన్నారు . అదేవిదంగా మహిళ కమిషన్ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటుంది ఏ రకమైన సహాయ సహకారాలు కావాలన్నా మహిళలకు సేవలు అందించడం కోసం సిద్ధమన్నారు. మహిళా కమిషన్ సహాయాన్ని కూడా తీసుకొని జిల్లా అధికారులు ఇంకా మెరుగ్గా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి కృష్ణవేణి మాట్లాడుతూ మహిళా కమిషన్ సభ్యులు ఉమాదేవి సూచించిన సలహాలు సూచనలు అన్ని తప్పక పాటిస్తామని మహిళలకు మెరుగైన సేవలు సఖి ద్వారా అందిస్తున్నాము. ఇంకా 24 గంటలు వారికి కావలసిన సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నాము, ఉంటామన్నారు. కార్యక్రమంలో సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ వరుణ శ్రీదేవీ కౌన్సెలర్ సునీత లీగల్ కౌన్సెలర్ గీతా కౌన్సిలర్ నాగమణి సఖి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తడిసిన ప్రతి ధాన్యం గింజను

# కొనుగోలు చేస్తాం..రైతులు అధైర్యపడొద్దు

◆ అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా రైతులకు అండగా ఉంటాం ◆ జిల్లాలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన ◆ తహసీల్దార్లకు జిల్లా కలెక్టర్ ఆదేశం



**జనగామ నవభూమి ప్రతినిధి మే 6 :**తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని రైతులు అధైర్య పడవద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. సోమ వారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు,ఈదురు గాలుల కారణంగా కలెక్టర్ మంగళ వారం జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన తహసీల్దార్లకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించినారు.తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈక్రమంలో జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజక వర్గంలోని తానేదార్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్తో కలిసి కలెక్టర్ సందర్శించి, పరిశీలించారు.ఈసందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమశాతాన్నిపరిశీలించి ,సంబంధిత కొనుగోళ్ల రిజిస్టర్లను తనిఖీ చేసి కేంద్రంలో అకాల వర్షానికి ఏమైనా ధాన్యం తడిసిందా? లారీలు అందుబాటులో ఉన్నాయా? వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోళ్లు పూర్తి కాగానే కాంటా వేసి మిల్లులకు తరలించాలని, ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ వివరాలను నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు.అదే విధంగా అన్ని మండలాల తహసీల్దార్ లు ఆయా మండలాల పరిధిలోని వివిధ గ్రామాల్లో పీఏసీఎస్, ఎంఏసీఎస్,ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యంకొనుగోలుకేంద్రాలను సందర్శించి, పర్యవేక్షించారు.ఈమేరకు దేవరుప్పుల మండలంలోని మాదాపురం గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అలాగే సింగరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శి%శీ%చారు.లింగాల ఘనపురం మండలంలోని చీటూరు, పటేల్ గూడెం, కుందారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. చిల్పూర్ మండలంలోని వెంకటాద్రిపేట గ్రామంలోనిధాన్యంకొనుగోలు కేంద్రాన్ని సందర్శించగా, ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించేందుకు సిద్ధం చేశామని పేర్కొన్నారు.తరిగొప్పుల మండలంలోని సోలీపురం, పోతారం గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించినారు.జనగామ మండలంలోని వడ్లకొండ, అడవి కేశ్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల ధాన్యం కొనుగోలుకేంద్రాలను సందర్శించగా, అదే విధంగా జాఫర్గడ్ మండలంలోని తిమ్మంపేట గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి.పర్యవేక్షించగా ఇదే క్రమంలో పాలకుర్తి మండలంలోని విస్నూర్, చెన్నూర్, మంచుప్పుల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాలను సందర్శించినారు.,నర్మెట మండలంలోని కన్నెబోయినగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించగా కేంద్రంలోని ధాన్యం బస్తాలను మిల్లుల తరలింపుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు.రైతులందరికీ ముఖ్యంగా తెలియ జేయునది ఏమనగా ఏరైతుకూ కూడాఅకాల వర్షం, ఈదురు గాలుల కారణంగా ధాన్యం తడిసినచో అధైర్యపడవద్దన్నారు కొనుగోలు కేంద్రంలోకి తీసుకువచ్చిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని కలెక్టర్ ఈసందర్భంగా రైతులకు తెలిపారు. ఈకేంద్రాల పర్యవేక్షణలోఆర్డీఓవెంకన్న,అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు

# పటిష్ఠ ఏర్పాట్లు చేయండి

◆ లక్షలాదిగా వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లు చేయాలి ◆ రవాణా,శానిటరీ,భద్రతా,వైద్యం,ప్రచార చర్యలు పక్కాగా ఉండాలి



**భూపాలపల్లి,మే 6 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే "అంతర్వాహిని" సరస్వతీ నదీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికార యంత్రాంగానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,ఐటీ, పరిశ్రమలు,చేనేత శాఖ మంత్రి శ్రీధర్ బాబు లు ఆదేశించారు. మంగళవారం మంత్రి సురేఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల రివ్యూ మీటింగ్ హైదరాబాద్ సెక్రటేరియట్ లోని ఎండోమెంట్ మంత్రి కార్యాలయంలో జరిగింది. అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ స్నానాని కి లక్షలాది భక్తులు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తారని తెలిపారు. సరస్వతీ నది పుష్కరాలు బృహస్పతి మిథున రాశి ( మిథున రాశి ) లోకి ప్రవేశించినప్పటి నుండి 12 రోజుల పాటు ఆచరిస్తారని,ఉమ్మడి రాష్ట్రంలో వచ్చిన పుష్కరాలు తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడిన తరువాత వచ్చాయని అన్నారు.2025 మే 14 న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కర కాలం ప్రారంభ మవుతాయని,అప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని చెప్పారు.మరుసటి రోజు సూర్యోదయం నుంచి పుష్కర పుణ్యస్నానాలు ఆచరించాల్సి ఉంటుందని గుర్తు చేశారు.ఈ పుష్కరాల కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్ల వివరాలు భక్తులకు సమగ్రంగా తెలిపేందుకు కాళేశ్వరం సరస్వతి పుష్కరాల వెబ్ పోర్టల్, మొబైల్ యాప్ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల ప్రారంభించారు.సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులు,యాత్రికులకు సంబంధించిన వివరాలు తెలిపేందుకు వాటిని ప్రారంభించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు.'సరస్వతీ పుష్కరాలు' పండుగకు స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతంగా చేపట్టినట్టు ఇరువురు మంత్రులు తెలిపారు.కొన్ని చిన్న చిన్న పనులు పెండింగ్ లో ఉన్నాయని... అవి కూడా పుష్కరాలు ప్రారంభం అయ్యేలోగా అయి పోతాయని అధికారులకు మంత్రులునివేదించారు. ఈ పుష్కరాలు విజయవంతం నిర్వహించేందుకు తమ ప్రభుత్వం చాలా క్రియాశీలకంగా పని చేస్తుందన్నారు.సమ్మక్క సారక్క జాతర,కొమురవెల్లి కల్యాణం,భద్రాచలం కల్యాణం మాదిరిగా ఈ పుష్కరాలు కూడా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల ని తాము సంకల్పిస్తున్నట్టు చెప్పారు.భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.చలువ పందిళ్లు, టెంట్లు,శాశ్వత మరుగుదొడ్లు ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు వివరించారు.కాళేశ్వరంకు సంబంధించిన వివరాలన్నీ ఆయా వెబ్ సైట్,యాప్ ద్వారా తెలియ జేయాలన్నారు.ఆర్టీసీ బస్సులను అవసరానికి అనుగుణంగా నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన ఉచిత బస్సు పథకం ద్వారా దేవాదాయ శాఖకు లాభం చేకూరి నట్టు మంత్రి కొండా తెలిపారు.మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నట్టు మంత్రి కొండా సురేఖ చెప్పారు.పుష్కరాలకు వచ్చే భక్తులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని మంత్రి సురేఖ సూచించారు.'ఉత్తరాన ప్రయాగ వద్ద,దక్షిణ భారతంలో కేవలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మాత్రమే సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని మంత్రి కొండా తెలిపారు.పవిత్ర సరస్వతీ పుష్కర స్నానం చేసిన వారికి సమస్త పాపములు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వాసిస్తారని ఆమె తెలిపారు. పీఠాధిపతులతో పవిత్ర పుష్కర స్నానం.సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు ఒక పీఠాధిపతి ఈ పుష్కర స్నానం చేయనున్నట్టు మంత్రి కొండా తెలిపారు. పుష్కర ప్రారంభం మే 15,16వ తేదీన శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠం,రంగంపేట, మెదక్ నుంచి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామిలు పాల్గొని సరస్వతి పుష్కరాలను ప్రారంభిస్తారన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర సీఎస్ రామకృష్ణరావు,డీజీపీ జితేందర్,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్,ఆర్అండ్ బీ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, ఎండోమెంట్ కమిషనర్ వెంకటరావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఇతర శాఖల ఉన్నత అధికారులు,ఆలయ ఈఓ మహేశ్,ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారానే అధిక దిగుబడులు


### వ్యవసాయ శాస్త్రవేత్త రాములు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 06 :**రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంభించడం ద్వారా పంటలలో అధిక దిగుబడులు పొందవచ్చు అని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ రాములు, డాక్టర్ చంద్రమోహన్ రెడ్డి, సిహెచ్ బాలచంద్రం తెలిపారు.పురపాలక కేంద్రంలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని జలాల్పురం శివారులో గల పి ఎస్ ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు వ్యవసాయంలో పాటించాల్సిన ఆధునిక పద్ధతులు, సేంద్రియ పద్ధతులు తోపాటు సస్రక్షణ చర్యలపై రైతులకు అవగాహన అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులతో మాట్లాడుతూ పోచంపల్లి మండల వ్యాప్తంగా వరి పంట రైతులు అధికంగా పండిస్తున్న నేపథ్యంలో రైతులు పంట తర్వాత తమ భూమిలో వరి కొయ్యలను కాల్చకుండా ఉండాలని దీనిద్వారా మట్టి సాంద్రత దెబ్బతినకుండా ఉంటుందని వారు తెలిపారు. కాగా యూరియా ఆధారపడకుండా పచ్చి రొట్టె ఎరువుల ద్వారా వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా అధిక లాభాలు పొందొచ్చని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వీరిరెడ్డి జిల్లా వ్యవసాయ సంచాలకులు వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్ది అంజిరెడ్డి, రేణిగుంట లాలయ్య, మండల వ్యవసాయ అధికారి శైలజ, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు నరేష్, శ్వేతా, సోనీ తదితరులు ఉన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో బిఎల్ఆర్



**మిర్యాలగూడ నవభూమి మే 6:-** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చక్రాల అశోక్ కు రూ.27వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని ఏ ఒక్కరి స్వార్థం కోసం ప్రభుత్వం పనిచేయదన్నారు. పార్టీలకతీతంగా ప్రభుత్వం నిస్వార్థ సేవలను అందిస్తుందని అందుకు అనుగుణంగా తన నియోజకవర్గ పరిధిలో ప్రతి ఒక్కరికి నిరంతరం అందుబాటులో ఉంటూ అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలను అందేలా చూస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షుడు తిప్పన రవీందర్ రెడ్డి, నాయకులు మంద సైదులు ఉన్నారు.

## నడిరోడ్డు మీద మహిళపై హత్యాయత్నం



**కాటారం,మే 6 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ స్టేషన్ కు అతి సమీపంలో మంగళవారం రోజున ఉదయం దారుణం చోటు చేసుకుంది.కాటారం మండలం దేవరాంపల్లి గ్రామానికి చెందిన మారుపాక సారయ్యను హత్య చేసిన కేసులో అదే గ్రామానికి చెందిన మారుపాక లచ్చక్క (42) నిందితురాలు. హత్య కేసులో నిందితురాలు లచ్చక్క బెయిల్ పై విడుదల కాగా ప్రతి మంగళవారం పోలీస్ స్టేషన్ కు వచ్చి హాజరు కావాల్సి ఉంది.అలాగే మంగళవారం ఉదయం కాటారం పోలీస్ స్టేషన్ కు వచ్చి హాజరై వెళ్లే క్రమంలో కొద్ది నెలల క్రితం హత్య కాబడిన మారుపాక సారయ్య కుమారుడు అంజి పథకం ప్రకారం లచ్చక్క పై గొడ్డలితో దాడి చేశాడు. స్థానికులు అంజిని అడ్డుకుని గాయపడిన లచ్చక్క ను భూపాలపల్లి ఆసుపత్రికి తరలించారు.ఆస్పత్రి లో చికిత్స పొందుతుంది.వీరు ఇరువురు దేవరాంపల్లి గ్రామంలో ఐదు గంటల భూమి విషయంలో తగాదాలు పెట్టుకుని డిసెంబర్ 14 న మారుపాక సారయ్యను లచ్చక్కతో పాటు మరో ముగ్గురు కలిసి దారుణంగా హత్య చేశారు.ఆ రోజు తండ్రి సారయ్యతో ఉన్న అంజి ఈ దాడిలో తప్పించుకున్నాడు.తన కండ్ల ముందే తండ్రి ప్రాణాలు పోవడంతో కక్ష్య పెంచుకున్న అంజి సమయం కొరకు వేచి చూసి మంగళవారం రోజున పోలీస్ స్టేషన్ సమీపంలో గొడ్డలితో లచ్చక్క పై దాడి చేశాడు.స్థానికులు అంజినీ అడ్డు కోకుండ ఉంటే లచ్చక్క అక్కడికక్కడే మృతి చెందేది అని స్థానికులు తెలియజేసారు.కాటారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## ఇండోర్ బ్యాట్‌మెంటన్ ఆడ్ హక్ కమిటీ ఏర్పాటు

**కాటారం,మే 6 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలో త్వరలో నిర్మించనున్న ఇండోర్ బ్యాట్మెంటన్ కోర్ట్ కొరకు కాటారం లోని షటిల్ క్రీడాకారులు సుమారుగా యాభై మంది మంగళవారం రోజున సమావేశమయ్యారు.ఈ సందర్భంగా క్రీడాకారులు అందరు కలిసి అడ్ హాక్ కమిటీని నియమించుకున్నారు.గౌరవ అధ్యక్షులు గా చీర్ల సమ్మిరెడ్డి,కమిటీ కీ సలహాదారులుగా పంతకాని సమ్మయ్య,జోడు శ్రీనివాస్,కోశాధికారు లుగా జగన్ నాయక్,ఆత్మకూరి కుమార్ యాదవ్, అడ్ హాక్ సభ్యులుగా బండి శ్రీనివాస్,జంగిడి రాజయ్య,గడ్డం కొమురయ్య యాదవ్,ఆత్మకూరి కుమార్ యాదవ్,కొట్టే ప్రభాకర్,బుడిమే లింగమూర్తి,ఎదులాపురం ప్రవీణ్,గోనె మహేష్, కురుసం అశోక్, ముక్కెర నాగరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ నూతన కమిటీ ఆద్వర్యంలో కొత్తగా నిర్మాణం చేపట్టే ఇండోర్ కోర్టు యొక్క పని నాణ్యతను చూడటం,జరగబోయే బ్యాట్మెంటన్ కోర్ట్ పనుల మీద సమీక్ష చేయడం, సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.ఇండోర్ కోర్ట్ కోసం నిధులు మంజూరు చేసిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు ధన్యవాదములు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు,సలహాదారులు,అడ్ హాక్ కమిటీ సభ్యులు,ఉదరి లక్ష్మణ్,కుమారస్వామి,చీర్ల రమేష్ రెడ్డి,గోపినాయక్,గంధం



రమేష్,ఓలపు శ్రీనివాస్,ఎదులాపురం విజయ్,బానుప్రకాష్,ఎడ్ల సతీష్,మంత్రి ప్రవీణ్,కొండగొర్ల రాజబాపు,సూర్యం, మారుపాక రాజేంద్రప్రసాద్, రాజు,శ్రీకాంత్,ఉదరి ఉదయ్,దుంపల నవీన్,నందు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని సిఎస్‌ను కోరిన బీసీ నేత లింగంగౌడ్



**మిర్యాలగూడ నవభూమి మే 6:-** సచివాలయంలో నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావును మంగళవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు మిర్యాలగూడకు చెందిన బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఫీజు బకాయిలన్ని విడుదల చేయాలని వినతిపత్రం సమర్పించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అంతేకాకుండా రాష్ట్రంలోనీ కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మా గాంధీ, శాతవాహన యూనివర్సిటీలలో కళాశాల యాజమాన్యాలు పరీక్షలను బహిష్కరించారని సకాలంలో పరీక్షలు జరగకపోతే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ నిధులన్నింటినీ విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని లింగంగౌడ్ కోరారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు

## ఇటీవల కురిసిన అకాల వర్షాలకు కూలిన ఇండ్లను సందర్శించిన ప్రజా సేవకుడు మంద జనార్ధన్







**మహాముత్తారం మే5 నవభూమి:** మహాముత్తారం మండలంలోని పోలారం, ఊట్లపెల్లి గ్రామాలలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు కూలిన రేకులను, పెంకుటి ఇండ్లను పోలారం ప్రజా సేవకుడు మంద జనార్ధన్ సందర్శించి ఆ కుటుంబాలను పరామర్శించాడు. ఇల్లు కూలిన, రేకులు లేచిపోయిన, గోడలు పడిపోయిన పోలారం, ఉట్లపల్లి గ్రామాల ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని జనార్ధన్ వేడుకున్నాడు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా సహకార అధికారి





**కాటారం,మే 6 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గారెపల్లి,దన్వాడ,శంకరాంపల్లి,రేగులగుడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా సహకార సంఘం అధికారి వాల్య నాయక్ సందర్శించి రైతులకు పలు సూచనలు సలహాలు తెలియ జేసారు.ధాన్యం తడవ కుండా క్రింద,పైన కవర్లు వేసుకోవాలని,తేమ శాతం ఎక్కువ లేకుండా ఆర బెట్టుకోవాలని,దమ్ము దూలి తాలు లేకుండా క్లీనర్ లో క్లీన్ చేసుకోవాలని,అలా తయారు చేసిన రైతుల ధాన్యాన్ని కాంటాలు పెట్టి తరలించడం జరుగుతుందని రైతులకు సూచించారు.తేమ శాతం లేకుండా,దమ్ము దూళి తాలు లేకుండా తయారైన రైతుల వరి ధాన్యాన్ని త్వరిత గతిన కాంటాలు పెట్టి మిల్లులకు తరలించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి రిలీఫ్ రెడ్డి, సీఈఓ ఎడ్ల సతీష్,సహకార సంఘం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### రియల్ ఎస్టేట్ కుదేలు..

## అమాంతం పడిపోయిన రిజిస్ట్రేషన్లు

**సూర్యాపేట-నవభూమి :** సూర్యాపేట జిల్లావ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలింది. సాగుభూముల క్రయ విక్రయాలు మచ్చుకు కూడా కనిపించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో అభివృద్ధి ఆనవాళ్లు లేకపోవడం, ప్రజల్లో కొనుగోలు శక్తి పడిపోవడంతో ప్లాట్లు, సాగు భూములు కొనేవారు కరువయ్యారు. ప్లాట్ల విషయంలో అయితే.. అమ్మేందుకు పదుల సంఖ్యలో ఉంటుంటే కొనేటోళ్లు ఒకరిద్దరు కూడా ముందుకు రావడం లేదు.బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో భూముల ధరలు సిరులు కురిపించాయి. రియల్ ఎస్టేట్ వెంచర్లు పెద్దఎత్తున వెలిశాయి. ప్రజలు కూడా అదే స్థాయిలో ప్లాట్లు కొనుగోలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కొత్త వెంచర్లు కనపడడం లేదు. ఎవరైనా ఆపద ఉండి డబ్బు కోసం ప్లాట్లు అమ్ముకుందామన్నా కొనుగోలు చేసేందుకు ఎవరూ రావడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో చుక్కనీళ్లు రాక ఎడారిని తలపించిన భూములకు కేసీఆర్ రైతు బంధు, పుష్కలంగా నీళ్లు, 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడంతో రైతులు పంటలు బాగా పండించారు. దాంతో అప్పటివరకూ రూ.వేలల్లో పలికిన భూముల ధరలు లక్షలకు చేరాయి. ప్రస్తుతం కొనుగోలు చేసేవారు లేక ధరలు అమాంతం పడిపోయాయి.అలివి కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం అన్నింటా విఫలమవుతున్నది. సాగు నీళ్లు లేవు. కరెంటు లేదు. రుణమాఫీ కాలేదు. రైతు భరోసా రాలేదు. ధాన్యానికి బోనస్ అందలేదు. ఇలా అన్నింటా రైతులు, ఇతర రంగాల వారు దెబ్బతిన్నారు. ప్రజా జీవనం ఉమ్మడి రాష్ట్రంలో మాదిరి అతలాకుతం అవుతున్నది. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో చేసిన అభివృద్ధి, తీసుకున్న నిర్ణయాలు, ఇచ్చిన సంక్షేమ ఫలాలతో ప్రజల చేతిలో డబ్బులు కనపడ్డాయి.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో పాలనా వైఫల్యం, నిర్లక్ష్యం వెరసి మళ్లీ ఉమ్మడి రాష్ట్ర పరిస్థితులు దాపురించి ప్రజల్లో కొనుగోలు శక్తి పడిపోయింది. ప్రధానంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం కుప్పకూలింది. గతంలో నిత్యం వందకుపైగా డాక్యుమెంట్లు వచ్చిన రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో నేడు.. ఎవరైనా వస్తే బాగుండు అని ఎదురుచూసే పరిస్థితులు దాపురించాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం మీద ఆధారపడి జీవనం సాగించిన వేలాది మంది ఏజెంట్లకు ఉపాధి కరువైంది. ఆయా కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్నమయ్యాయి.గణనీయంగా పడిపోయిన ప్లాట్ల ధరలుగత ముఖ్యమంత్రి కేసీఆర్ ఓ విజన్‌తో ప్రాజెక్టులు నిర్మించి సాగు నీటిని తెస్తే రైతులకు భూములకు విలువ పెంచారు. మరోవైపు కనీవిని ఎరుగని రీతిన అభివృద్ధితో అన్ని ప్రాంతాల్లో డిమాండ్ పెరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధి, సంక్షేమం నిలిచిపోవడంతో జిల్లా కేంద్రంతోపాటు కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి పట్టణాల్లో గానీ, మండల కేంద్రాల్లో గానీ ఒక్కటంటే ఒక్క వెంచర్ కూడా కొత్తగా రాలేదు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో గతంలో కుడకుడ రోడ్డు, గాంధీనగర్, దురాజ్‌పల్లి ప్రాంతాల్లో గజం రూ.15 వేల నుంచి 20 వేల వరకు పలికిన చోట కూడా నేడు విక్రయాలు లేవు. డబ్బులు అత్యవసరం ఉన్న వాళ్లు గజం రూ.10వేలకు అమ్ముకునేందుకు కొనేవాళ్లు లేరు. సూర్యాపేట రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అప్పట్లో రోజుకు 70 నుంచి 100 రిజిస్ట్రేషన్లు కాగా, నేడు ఒకటీ రెండు కూడా రావడం లేదు.సాగు భూముల పరిస్థితి మరీ దారుణంగత ఉమ్మడి రాష్ట్రంలో బీళ్లుగా ఉన్న భూముల ధరలు ఎకరాకు ఆయా ప్రాంతాలను బట్టి రూ.30 వేల నుంచి 70 వేల వరకు పలికేవి. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టులు నిర్మించి నీళ్లు తీసుకురావడంతో బీడు భూములు సిరులు పండించాయి. రైతుల చేతిల్లో డబ్బు కనపడింది. జరిగిన అభివృద్ధికి అనుగణంగా భూములు ధరలు పెరిగాయి. ఎకరా రూ.30 లక్షల నుంచి కోటి రూపాయల వరకు పలికాయి. కొంతమంది రైతులు తమకు ఉన్న భూమిలో ఒకటో, రెండో ఎకరాలు అమ్మి ఇల్లు నిర్మించుకోవడం, ప్లాట్లు కొనుగోలు చేయడం, పిల్లలను కార్పొరేట్ విద్యా సంస్థల్లో చదివించడం, కొత్త వాహనాలను కొనుగోలు చేయడం వంటివి చేసి సౌకర్యవంతమైన జీవనం గడిపారు. కానీ నేడు నీళ్లు రాక పంటలు ఎండిపోతుండడంతో మళ్లీ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏడాదిన్నర క్రితం వరకు రూ.30 లక్షల నుంచి కోటి రూపాయలు పలికిన భూములు నేడు అమ్ముకుందామంటే కొనేవాళ్లు దొరకడం లేదు. ఎవరైనా కొనేందుకు వచ్చినా అడ్డికి పావుసేరు లెక్క అడుగుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా వైఫల్యం కారణంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం నాశనమై తామంతా రోడ్డున పడే పరిస్థితులు దాపురించాయని ఆ రంగంపై ఆధారపడిన పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొనేవారు ఒక్కరుంటే.. అమ్మేవాళ్లు వందల మందిగత ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఒక ఊపు ఊపింది. ప్రస్తుతం పరిస్థితి దారుణంగా ఉంది. అమ్మేవాళ్లు వంద మంది ఉంటే కొనేవాళ్లు ఒక్కరుంటున్నారు. అమ్మేవాళు నష్టానికి అమ్ముకోలేకపోతున్నారు. కొనేవాళ్లు ధర పెట్టడానికి ఆసక్తి చూపడం లేదు. ప్లాట్లు, ఇండ్లు అమ్ముడు పోవడం లేదు. గతంలో రోజుకు కనీసం ఒకటి, రెండు ప్లాట్లు అయినా అమ్ముడుపోయేవి. ప్రస్తుతం రెండు నెలలకు ఒక్క ప్లాటు కూడా అమ్మలేకపోతున్నాం. మాలాంటి ఏజెంట్ల కుటుంబాలు గడిచే పరిస్థితి లేదు.అమ్మేవారున్నా కొనేవాళ్లు లేరు రియల్ ఎస్టేట్ పరిస్థితి రోజురోజుకూ పడిపోతున్నది. గతంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో అభివృద్ధి పథంలో పయనించడంతో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. హైదరాబాద్ నుంచి కూడా వచ్చి సూర్యాపేటలో ప్లాట్లు, ఇండ్లు కొనుగోలు చేశారు. రోజూ వందల రిజిస్ట్రేషన్లు అయ్యేవి. ప్రస్తుతం అమ్మేవారు ఉన్నా కొనేవారు లేరు. రిజిస్ట్రేషన్లు లేక దస్తావేజు షాపులన్నీ వెలవెలబోతున్నాయి. కుటుంబాలు సాగే పరిస్థితి లేదు. దీనికితోడు ప్రభుత్వం స్లాట్ రిజిస్ట్రేషన్ తీసుకొస్తామని చెప్తున్నది. అదే కనుక జరిగితే మా కుటుంబాలు రోడ్డున పడుతాయి. ప్రభుత్వం పునరాలోచించి స్లాట్ రిజిస్ట్రేషన్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలి.

## పరీక్షలు ఎప్పుడు.. డిగ్రీ విద్యార్థుల ఎదురుచూపులు

**రామగిరి-నవభూమి** :నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీతోపాటు రాష్ట్రంలోని పలు యూనివర్సిటీల పరిధిలో ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలకు ప్రభుత్వం కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయి పడింది. వాటి విడుదల కోసం గతేడాది అక్టోబర్ నుంచి ఆయా కళాశాలల యాజమాన్యాలు ఆందోళన చేస్తూనే ఉన్నాయి. అప్పులు చేసి కళాశాలల నిర్వహణ చేయలేమంటూ గత నెల నుంచి జరుగాల్సిన పలు సెమిస్టర్లు, ప్రాక్టికల్స్, థియరీ పరీక్షలను నిర్వహించకుండా నిరసన వ్యక్తం చేస్తున్నాయి. 2025-26 విద్యా సంవ్సతరంలో పలు కోర్సులో ప్రవేశానికి నిర్వహించే సెట్ పరీక్షలు సమీపిస్తుండడంతో తమ డిగ్రీ పరీక్ష నిర్వహణపై సందిగ్ధం తొలగక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.డిగ్రీ పరీక్షల నిర్వహణపై సందిగ్ధత తొలగడం లేదు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్స్ విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం పరీక్షలు నిర్వహించలేమని చేతులెత్తేశాయి. దాంతో మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జరుగాల్సిన డిగ్రీ పరీక్షలు ప్రశ్నార్థకంగా మారాయి. 2024-25 విద్యా సంవత్సరంలో డిగ్రీ చివరి సెమిస్టర్‌తోపాటు పలు సెమిస్టర్ల విద్యార్థులకు ఏప్రిల్ 2 నుంచి ప్రాక్టికల్స్ జరుగాల్సి ఉండగా వాయిదా పడ్డాయి.గత నెల 11 నుంచి జరుగాల్సిన డిగ్రీ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ థియరీ పరీక్షలనూ వాయిదా వేశారు. ప్రభుత్వం ఇప్పటి వరకు చర్చలు జరుపకపోకపోవడం, రీయింబర్స్‌మెంట్ విడుదలపై స్పష్టత ఇవ్వకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు పరీక్షల నిర్వహణకు సుముఖంగా లేవు. ఎంజీయూ పరిధిలో మే 15 వరకు జరుగాల్సిన పరీక్షలు అధికారులు వాయిదా వేయగా తిరిగి ఎప్పుడు నిర్వహిస్తారు అనేదానిపై ప్రకటనేమీ చేయలేదు. దాంతో డిగ్రీ విద్యార్థులు గందరగోళంలో పడ్డారు.ఉమ్మడి జిల్లాలో రూ.120కోట్లకుపై బకాయిలు..ఎంజీయూ పరిధిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రూ.120కోట్లకుపైగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. ఎంజీయూ పరిధిలో గతంలో 140 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఉండగా.. కొవిడ్ ప్రభావం, దోస్త్ ఆన్‌లైన్ విధానం, ఇతర కారణాలతో ప్రస్తుతం కాలేజీల సంఖ్య 68కి చేరింది. వాటిలో 14వేలకు పైగా విద్యార్థులు చదువుతున్నారు. ఫైనల్ ఇయర్ వాళ్లు 6వేలకు పైగా ఉన్నారు. రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉండడంతో కళాశాలల అద్దె, వర్సిటీ ఫీజులు, మున్సిపాలిటీ ట్యాక్స్, అధ్యాపకుల వేతనం, నిర్వహణ ఖర్చు చెల్లించలేక అప్పుల పాలవుతున్నామని ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు వాపోతున్నాయి.సమీపిస్తున్న ప్రవేశ పరీక్షలు..డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు వివిధ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే ఎడ్‌సెట్, ఐసెట్, లాసెట్ వంటి పరీక్షల నిర్వహణ తేదీలు ఇప్పటికే రాష్ట్ర ఉన్నత



విద్యామండలి ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే డిగ్రీ పరీక్షల నిర్వహణ ఎప్పుడు? అనేది మాత్రం తెలియడంలేదు. మరోవైపు సెట్ పరీక్షలు సమీపిస్తుండడంతో ఫైనలియర్ విద్యార్థులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.పరీక్షలు నిర్వహించి ఆదుకోవాలి.డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోడంతో మేము ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే విడుదల చేసి కళాశాలల యాజమాన్యానికి భరోసా కల్పించాలి. యూనివర్సిటీ పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారో ప్రకటించడం లేదు. పలు కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షలు సమీపిస్తుండటంతో ఆందోళన చెందుతున్నాం. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలి.పట్టించుకోకపోతే కాలేజీలు మూసేస్తాం ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలి. కళాశాలలను బంద్ చేసి, పరీక్షలు బహిష్కరించి నిరసన తెలుపుతున్నా స్పందించకపోవడం బాధాకరం. కళాశాలలు నడుపలేకపోతున్నాం. అవసరమైతే ప్రైవేట్ డిగ్రీ కళాశాలలను శాశ్వతంగా ముసి వేయడానికి సిద్ధంగా ఉన్నాం. ప్రభుత్వం అర్థం చేసుకుని సమస్యను పరిష్కరించి ఆదుకోవాలి.ప్రభుత్వం ఆదేశిస్తేనే పరీక్షలు ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యం ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కోసం ఆందోళన చేస్తుండడంతోనే పరీక్షలను ఎంజీయూ పరిధిలో ఇప్పటికే రెండు సార్లు వాయిదా వేశాం. ప్రభుత్వం, ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాల మేరకే మళ్లీ నిర్వహణ తేదీలు ప్రకటించే అవకాశం ఉంది. ఉత్తర్వులు లేకుండా పరీక్షల పునఃనిర్వహణ షెడ్యూల్ ప్రకటించి విద్యార్థులను ఇబ్బంది పెట్టొద్దనే తేదీలు వెల్లడించడం లేదు.

## డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కేటాయించాలి

**మిర్యాలగూడ-నవభూమి :** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ లబ్ధిదారులు ఆందోళనకు దిగారు. గతంలోనే డ్రా తీసి లబ్ధిదారులను గుర్తించినా ఇప్పటికీ ఇండ్లు అప్పగించకపోవడంతో అన్యాయమంటూ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ డ్రా పద్ధతిలో లబ్ధిదారులను గుర్తించి రెండేండ్లు కావస్తున్నా ఇంతవరకు ఇండ్లు కేటాయించడం ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అద్దె ఇండ్లలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. పట్టణంలో 566 డబుల్ బెడ్రూమ్ ఇండ్లు సిద్ధంగా ఉన్నప్పటికీ కేటాయించకపోవడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమ పేర్లను తొలగించి వేరే వారిని ఎంపిక చేసే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.



కార్యక్రమంలో లబ్ధిదారులు నాజర్‌వలీ, నస్రీన్, రేష్మా, రెహానా, బుర్హాన్, రహీమున్నీసా పాల్గొన్నారు.

## మినీ అంగన్వాడి టీచర్స్‌కు పదోన్నతి కల్పించడం పట్ల జిల్లా యూనియన్ నాయకుల హర్షం



**మిర్యాలగూడ నవభూమి మే 6:-:-** రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్వాడి టీచర్లకు అంగన్వాడి టీచర్లుగా పదోన్నతి కల్పించడం పట్ల అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)అధ్యక్షులు బొందు పార్వతి హర్షం ప్రకటించారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ తమ యూనియన్ గత కొన్నాళ్లుగా చేసిన పోరాట ఫలితమని ఆమె అన్నారు. మినీ అంగన్వాడి టీచర్లు గత కొన్నాళ్లుగా రూ.7,800లు చాలిచాలని వేతనాలతో 3, 989 మంది అంగన్వాడి టీచర్స్ పని చేశారని ప్రస్తుతం ప్రభుత్వం అంగన్వాడి టీచర్స్ కు సమానంగా పదోన్నతి పొందిన వారికి రూ,13,650లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమన్నారు. అదేవిధంగా అర్హులైన టీచర్లకు కూడా సూపర్ వైజర్లుగా పదోన్నతి కల్పించాలని కోరారు. కార్యదర్శి ఇంద్రపల్లి సైదమ్మ, జిల్లా కమిటీ సభ్యులు ప్రమీల స్వరాజ్యం, సైదమ్మ, అరుణ, రషిద, విజయలక్ష్మి, విజయ, రాధాబాయి ఉన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్‌లో అన్ని రకాల వైద్య సేవలు

### మండల వైద్యాధికారి ఎన్. సందీప్





**మహాముత్తారం మే06 నవభూమి:** :మహాముత్తారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని మండల వైద్య అధికారి ఎన్. సందీప్ తెలిపారు. పాముకాటుకు, తేలు కాటుకు, కుక్క కాటుకు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. జ్వరం, జలుబు, దగ్గు, దమ్ము, టీబీ, షుగర్, లోబిపి,ఐబీపీ, గ్యాస్ ట్రబుల్ అన్ని రకాల రోగులకు మందులు ఇవ్వబడునన్నారు. అదేవిధంగా అన్ని రకాల టెస్టులు చేయబడునున్నారు. కావున మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వైద్య సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## చిన్నారి అకిరా నందన్‌కు మాజీ మంత్రి ఎర్రబెల్లి ఆశీర్వదం

### బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




**పాలకుర్తి నవభూమి మే 06 :**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన భారత రాష్ట్ర సమితి యువజన నాయకులు కాశబోయిన సాయి-కళ్యాణి దంపతుల కుమారుడు అకిరా నందన్ ప్రథమ పుట్టినరోజు వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ సంయుక్త కార్యదర్శి దొంతమల్ల గణేష్,ఎడవెల్లి రమేష్,గాదె పాక శ్రీనివాస్,వెంకట్ నాయక్,సురేష్ నాయక్, మండల పట్టణ ముఖ్య నాయకులు యువజన సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు నిరంతర పోరాట ఫలితమే జీఓ 306

### పోరాడి సాధించుకున్న మినీ అంగన్వాడి టీచర్స్

### యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సునీత, జయలక్ష్మి

**మిర్యాలగూడ నవభూమి, మే 6:-** సిఐటీయు నిరంతర పోరాటాల ఫలితమే జిఓ 306 విడుదల అని అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.సునీత, ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి , ఉపాధ్యక్షులు సాంబమ్మ, నల్లగొండ జిల్లా అధ్యక్షులు బొందు పార్వతిలు మినీ అంగన్వాడీ టీచర్స్ ను మెయిన్ అంగన్వాడీ టీచర్స్ గా అప్ గ్రేడ్ చేయాలని రాష్ట్ర మంత్రులు, అధికారులు, ఎంపీలు,ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు సమర్పించి సిఐటియు ఆధ్వర్యంలో నిరంతరం చేసిన పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్వాడీ టీచర్స్ ను మెయిన్ అంగన్వాడీ టీచర్స్ గా అప్ గ్రేడ్ చేస్తూ 306 జీఓను విడుదల చేసిందన్నారు. పోరాడి విజయం సాధించిన 4 వేల మంది మినీ అంగన్వాడీ టీచర్లకు అభినందనలు, అండగా నిలబడ్డ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. జీఓలో 12 నెలల పెండింగ్ వేతన బకాయిలపైన రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదనీ తక్షణమే స్పష్టత ఇవ్వాలన్నారు. 12 నెలల పెండింగ్ వేతన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని, పెండింగ్ వేతనాలకు సరిపడ బడ్జెట్ ను వెంటనే విడుదల చేయాలని కోరారు.



నవభూమి
www.navabhoomi.in
9 | హైదరాబాద్
బుధవారం
07 । మే,2025



## తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమావేశం

**మిర్యాలగూడ నవభూమి మే 6:-** తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ నల్గొండ జిల్లా కమిటీ సమావేశం మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని అసోసియేషన్ భవనములో మంగళవారం నిర్వహించారు. సమావేశంలో తెలంగాణ డాన్స్ స్పోర్ట్ జిల్లా అధ్యక్షుడు పాతన బోయిన శేఖర్, టౌన్ అధ్యక్షుడు అలుగుబెల్లి వెంకట్, జిల్లా కార్యదర్శి రాము లు మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో పనిచేస్తున్న డాన్స్ మాస్టర్ లందరూ ఐక్యమత్తంగా ఉండాలని జిల్లాల వారీగా అసోసియేషన్ ఏర్పాటు చేయడం ద్వారా ఏ జిల్లా వారు, ఆ జిల్లాలోనే తమ డాన్స్ వృత్తిని కొనసాగించాలే తప్ప, వేరే జిల్లాల మాస్టర్లు ఇంకొక జిల్లాకు వెళ్లి డాన్స్ నేర్పడం సమంజసం కాదని వారు అన్నారు.త్వరలో జిల్లా కమిటీ సభ్యులు అందరికీ అసోసియేషన్ ద్వారా ఐడి కార్డులను అందజేస్తామని అసోసియన్ కాదని ఎవరైతే డాన్స్ మాస్టర్లు జిల్లాలో కొనసాగితే వారిపై అసోసియేషన్ తరపున చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసోసియేషన్ ద్వారా సభ్యత్వం లేని వారికి పని చేసే అర్హత లేదని, డాన్స్ వృత్తినే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న డాన్స్ మాస్టర్ లకు తమ వంతు సహకారం ఉండాలని, పాఠశాల యాజమాన్యాన్ని కోరామన్నారు. తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ స్టేట్ బాడీ ద్వారా గణేష్,భాను,శేఖర్ మాస్టర్లను మిర్యాలగూడకు ఆహ్వానించింది త్వరలో జిల్లా డాన్స్ మాస్టర్లకు ఐడి కార్డు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో నల్గొండ జిల్లా వివిధ మండలాల డాన్స్ మాస్టర్లు పాల్గొన్నారు.

## 20న దేశవ్యాపిత కార్మిక సంఘాల సమ్మె

### ఆశ వర్కర్ల సమ్మె నోటీసు: సిఐటియు



**ఖమ్మం రూరల్, నవభూమి, మే 6:** నాలుగు కార్మిక కోడులను రద్దు చేయాలని, ఆశ వర్కర్లకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా 50 లక్షల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20న జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె సందర్భంగా తెలంగాణ ఆశా కార్యకర్తల యూనియన్ సిఐటియు ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎం వెంకటాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్కీమ్ వర్కర్లతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని, కనీస వేతనాలు అమలు చేయడం లేదని, కార్మికులుగా గుర్తించడం లేదని, ఈ డిమాండ్స్ తో పాటుగా కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడులుగా తీసుకొచ్చేటువంటి వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20న జరుగనున్న దేశవ్యాపిత సమ్మెలో ఆశ వర్కర్లు, స్కీమ్ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలో గ్రానైట్, రైస్ మిల్లులు తదితర పరిశ్రమలలో మంగళవారం సమ్మె నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు బి మల్లేశ్వరి, బి జ్యోతి, జిల్లా నాయకులు భాగ్యమ్మ, సుభద్ర, మండల నాయకులు ఉష, ఉమా, నాగమణి, నీలిమ, కృష్ణవేణి, సూరమ్మ, అరుణ, సుజాత, తిరపమ్మ, శ్రీవిద్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వీరయ్య, వెంకన్న, రవి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**జూలురుపాడు,మే 06 (నవభూమి ప్రతినిధి) :**ప్రజా పాలనలో ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ భవనాలు ఉండాలనే సత్ సంకల్పంతో అనేక చర్యలు తీసుకుంటున్నామని వైరా నియోజక వర్గ శాసన సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ వెల్లడించారు. మండల కేంద్రంలో రెవెన్యూ భూమి సర్వే నెంబర్ 264/ఆ లో గల రెండు కుంటల విస్తీర్ణంలో వెంగన్నపాలెం గ్రామ పంచాయతీ నూతన కార్యాలయానికి మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, ఇందిరమ్మ పాలన పేదల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని దానికోసం ఎంత ఖర్చయినా వెనుకాడబోమని అన్నారు. మండల కేంద్రంలో పెరుగుతున్న జనాభా కు అనుగుణంగా మౌలిక సదుపాయాలు బస్ షెల్టర్, ప్రజా మరుగు దొడ్లు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. వాటికి సింగరేణి యాజమాన్యం సిఎస్ఆర్ నిధులు కేటాయించిందని వెల్లడించారు. గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు,వీధి వ్యాపారులకు,మహిళలు,వికలాంగులకు,రోగ గ్రస్తులకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. నూతన భవన నిర్మాణానికి గిరిజన ప్రాంత అభివృద్ధి ప్రత్యేక నిధుల ద్వారా 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్నట్లు సమాచారం. త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోనికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ స్వాతి బిందు, ఎం పి డి ఓ కరుణాకర్ రెడ్డి, ఎం పి ఓ తులసీ రాం,పంచాయతి రాజ్ డిఈ నాగేందర్,ఏ ఈ కార్తీక్, ఐటి డి ఎ ఇంజనీరింగ్ అధికారులు మధుకర్,యశ్వంత్,సి ఐ ఇంద్రసేనా రెడ్డి,ఎస్ ఐ రవి, గ్రామ కార్యదర్శి గోరపూడి లక్ష్మి నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాళోత్ మంగీలాల్,జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి,దుద్దుకూరు మధుసూధన్ రావు,నర్వనేని పుల్లారావు,వేల్పుల నర్సింహరావు,రామిశెట్టి నాగేశ్వరావు,ధరవత్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అశ్వాపురం ప్రెస్ క్లబ్

**అశ్వాపురం మే 6 నవభూమి:** పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు జన్మదిన సందర్భంగా అశ్వాపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మణుగూరు లోని క్యాంప్ ఆఫీస్ (ప్రజా భవన్ ) లో ఎమ్మెల్యే పాయంను కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెలమ రాజేందర్ మండలం లోని జర్నలిస్టుల యొక్క సమస్యలను వివరించారు. పాయం వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు ములకలపల్లి గోపీనాథ్,పర్సబోయిన రాధాకృష్ణ, గరికపాటి అంజన్ రావు, గొల్లపల్లి నరేష్, నాగరాజు, సాధు అర్జున్, దేవారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం విక్రయానికి పడరాని పాట్లు



**మాగనూరు-నవభూమి :** మండలంలోని వడ్వాట్ వైష్ణవి రైస్ మిల్లులో ధాన్యం బస్తాలు దింపుకోకుండా రైస్‌మిల్లు యజమాని తాళం వేసుకొని వెళ్లాడని.. రైస్‌మిల్లు వద్ద ఎదురుచూస్తున్న రైతులు ధర్నాలు చేస్తేనే ధాన్యం కొంటారా అని ఆవేదన వ్యక్తం చేస్తూ వడ్వాట్ సమీపంలోని జాతీయ రహదారిపై సోమవారం మధ్యాహ్నం మూడు గంటల మధ్యలో పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడు తూ.. వడ్వాట్ గేటు సమీపంలో ఉన్న వైష్ణవి రైస్ మిల్లు వద్ద మూడు రోజులుగా సుమారు 50మంది రైతులు సొంత, కిరాయి వాహనాలతో పడిగాపులు కాసిన వడ్లు కొనుగోలు చేసే సమయానికి మిల్లు క్వాంటిటీ అయిపోయిందని చెబుతున్నారని వాపోయారు. కొంతమంది రైతుల దగ్గర ప్రభుత్వానికి విరుద్ధంగా 3నుంచి 5కిలోల తరుగు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఓపక సీఎం, వ్యవసాయ శాఖ మంత్రులు రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొంటుందని గొప్ప లు చెప్పుకుంటున్నా.. ఇకడ రైస్‌మిల్లులో యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. రైస్‌మిల్ యజమానులకు ఆంక్షలు విధించడంతో ధాన్యం క్వాం టిటీ అయిపోగానే మళ్లీమళ్లీ రైతులు ధర్నాలు చేస్తే తప్పా ప్రభుత్వం ధాన్యం కొనలేని పరిస్థితికి జారిపోయిందని రైతులు మండిపడుతున్నారు. మిల్లర్లు మూడునుంచి ఐదు కిలోల తరుగు ఇస్తేనే వడ్లు కొంటామని లేకపోతే మిగతా రైతులు వేరే రైస్‌మిల్లుకు వెళ్లాలని చెబుతున్నట్లు పేర్కొన్నారు. ధాన్యం అమ్ముకోవాలంటే రైతులు రోడ్డు ఎకాల్సిన పరిస్థితి నెలకొందని.. అధికారులు మిల్లుల వైపు కన్నె త్తి చూడకపోవడంతో మి ల్లర్లు, అధికారులపై రైతులు మండిపడుతున్నారు. గంటపాటు జాతీ య రహదారిపై రైతులు ధర్నా చేయడం తో ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి ప్రజలు నానా అవస్థలు పడ్డారు. విషయం తెలుసుకున్న తాసీల్దార్ సురేశ్‌కుమార్, ఏఎస్సై ఘటనా స్థలానికి చేరుకొని రైతులకు ఎంత నచ్చ చెప్పిన అధికారులు వచ్చి నామమాత్రంగా వారికి చెప్పడంతో ఆ పూ టకు ధాన్యం కొని మళ్లీ యథావిధిగా మిల్లర్లు క్వాంటిటీ అయిపోయిందని చెప్పి రైతుల ద్వారా తరుగు తీసి కొనుగోలు చేసుకుంటున్నారని తాసీల్దార్‌కు తెలిపారు. అలా ఏం జరగకుండా నేను ముందుండి వడ్లు దింపిస్తానని రైతులతో మాట్లాడారు. అయినా రైతులు వినకుండా ధర్నాకు కూర్చున్నారు. ధాన్యం కొనేలా సంబంధిత అధికారులు చర్యలు సం ప్రదింపులు జరిపి వైష్ణవి రైస్ మిల్ యజమానితో ధాన్యం కొనేలా చర్యలు తీసుకోవాలని చెప్పడంతో అప్పటికప్పుడు ప్రస్తుతానికి 3000 బస్తాలు తీసుకోవాలని రైస్ మిల్ యజమానికి ఒప్పించడంతో రైతులు ధర్నా విరమించుకున్నారు. వివిధ గ్రామాల రైతులు భారీగా పాల్గొన్నారు.

## రూ.4కోట్ల ఐపీ పెట్టిన ఖరీదుదారుడు

**గద్వాల-నవభూమి :** కమీషన్‌దారుల నుంచి ఓ ఖరీదుదారుడు ధాన్యం తీసుకొని తీరా వారికి డబ్బులు చెల్లించకుండా ఐపీ పెట్టిన ఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకోవడం కలకలం రేగుతుం ది. బాధితుల వివరాల మేరకు.. జిల్లా కేంద్రంలో ని మార్కెట్ యార్డ్‌లోని ఓ ఖరీదుదారుడు ఆయా కమీషన్‌దారుల దుకాణాల్లోకి వెళ్లి రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఖరీదు చేసినట్లు సమాచారం. వాస్తవానికి ధాన్యం ఖరీదు చేసిన అనంతరం 7నుంచి 14రోజుల్లోగా డబ్బులు చెల్లించాలి. కానీ సదరు ఐపీ పెట్టిన ఖరీదుదారుడు నెలల గడుస్తున్నా కమీషన్‌దారుల నుంచి తీసుకున్న ధాన్యం డబ్బులు చెల్లించకుండా మాటలు చెబుతూ కాలంగడిపాడు. డబ్బులు రాకపోవడంతో కమీషన్‌దారులు తమ వ్యాపారం దెబ్బతింటుందని గ్రహించి తమ డబ్బులు చెల్లించాలని ఖరీదుదారుడిపై ఒత్తిడి చేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో సదరు ఖరీదుదారుడు నారాయణపేట జిల్లా మార్కెట్ యార్డ్‌లో కూడా కమీషన్‌దారుల నుంచి ధాన్యం తీసుకొని డబ్బులు చెల్లించకుండా తిరుగుతున్నడాని వారు డబ్బులు చెల్లించాలని వత్తిడి చేసినట్లు సమాచారం. అలాగే మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కూడా కమీషన్‌దారుల దగ్గర కూడా ధాన్యం తీసుకుని డబ్బులు చెల్లించలేక పోవడంతో సదరు కమీషన్‌దారుల ఫిర్యాదు మేరకు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులను ఆశ్రయించడంతో వారు అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సమాచా రం. పక్క రాష్ట్రంలోని రాయిచూర్ జిల్లాలో కూడా సదరు ఖరీద్‌దారుడు పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించేది ఉందని స్థానికుల ద్వారా తెలిసింది. గద్వాల మార్కెట్ యార్డ్‌లోని కమీషన్‌దారులతోపాటు అన్ని దగ్గర రూ.4కోట్లకు పైగా ఐపీ పెట్టి తనకు డ బ్బులు ఇవ్వాలని వత్తి డి చేసిన వారికి కోర్టు నుంచి నోటిసులి వ్వడంపై కమీషన్‌దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారం 20 రోజుల నుండి జిల్లా కేంద్రంతోపాటు మహబూబ్‌నగర్, నారాయణపేట, కర్ణాటకలోని రాయచూర్ జిల్లా లో కమీషన్‌దారులు చర్చించుకోవడంతో విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇలా చేయడం వల్ల నష్టపోతారు..వాస్తవానికి మార్కెట్ యార్డ్‌లో రైతులు తీసుకొచ్చిన అనంతరం కమీషన్‌దారుల నుంచి ఖరీద్‌దారులు ధాన్యంను తీసుకుంటారు. రైతులకు తక్షణమే కమీషన్‌దారులు డబ్బులు చెల్లిస్తారు. కమీషన్‌దారుల నుంచి ధాన్యం తీసుకున్న ఖరీదు దారులు 7 నుంచి 14 రోజుల గడువులో డబ్బులు చెల్లించాలి. లేని పక్షంలో అందుకు తగ్గ ట్లు వడ్డీతో కలిపి డబ్బులు చెల్లించాలి. ఆ విధం గా మార్కెట్‌లో ని బంధనలు పెట్టుకున్నట్లు తెలిపారు. కానీ ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వకుండా ఇలా చేయడం ద్వారా కమీషన్‌దారులు పెద్ద మొత్తంలో నష్టపోతారు. వారి వ్యాపారం దెబ్బతింటుంది. వ్యాపారం దెబ్బతింటే వ్యా పా రం చేసే వారు లేకపోతే రైతులకే పెద్ద నష్టం. ఇలా ఉన్న ఫలంగా ఐపీలు పెడితే తమ ప రిస్థితి ఏంది అంటు.. ఇప్పటికే కమీషన్‌దారులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం చొరవ తీ సుకుని కమీషన్‌దారులకు న్యాయం జరిగే విధం గా చూడాలని కోరారు.

## రోడ్డెక్కిన పొన్నకల్ రైతులు



**మూసాపేట-నవభూమి :** వరి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు ధర్నా చేపట్టారు. నెల రోజులుగా పంటను కోసి ధాన్యం విక్రయించాలని ఎదురుచూస్తున్నా.. సేకరణ చేయడం లేదని ఆగ్రహించిన అన్నదాతలు రోడ్డుకు అడ్డంగా కంప, రాళ్లు పెట్టి ఆందోళన చేపట్టారు. అడ్డాకుల మండలంలోని పొన్నకల్‌లో వరిధాన్యం సేకరించడం లేదని అధికారులను శనివా రం నిలదీయడంతో సోమవారం తాసీల్దార్ గ్రామ పంచాయతీ వద్దకు వస్తారు. మాట్లాడుదామని రైతులకు సర్దిచెప్పినట్లు తెలిపారు. అందుకు సోమవారం ఉదయం 9గంటల నుంచే పొన్నకల్ రైతులంతా జీపీ సమీపంలో రోడ్డుపై నిరీక్షించారు. తాసీల్దార్ శేఖర్ గ్రామానికి వచ్చారు. రైతులు ఉన్నచోట కాకుండా నేరుగా గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లారు. తాసీల్దార్‌ను రైతులు అక్కడికే రావాలని, జీపీ వద్దకు వస్తే మా సమస్యలు విన్నవించుకుంటామని ఫోన్‌ద్వారా కోరినట్లు తెలిపారు. కానీ అం దుకు తాసీల్దార్ మీ గ్రామంలోనే ఉన్న కొనుగోలు కేంద్రం వద్దకే రావాలని సూచించారు. అందుకు ఆగ్రహించిన రైతులు తమ ధాన్యం సేకరణ చేయనందుకే తాసీల్దార్ జీపీ వద్దకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ రోడ్డుకు ఇరువైపులా కంప, రాళ్లను తీసుకొచ్చి రోడ్డుకు అడ్డంగా వేసి ఆందోళన చేశారు. అక్కడికి చేరుకున్న ఏపీఎం సుధీర్‌కుమర్ కొనుగోలు కేంద్రం వద్దకు ధాన్యం తీసుకోస్తే కొనుగోలు చేస్తామని చెప్పారు. అందుకు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామం మొ త్తం ఇక్కడే ఉండడంతోపాటు వ్యవసాయ పంట లు కూడా గ్రామం చుట్టూ ఉన్నాయని, మీరు పొన్నకల్‌కు అనుబంధ గ్రామం దుబ్బపల్లి వద్ద కొనుగోలు కేంద్రం ఎలా ఏర్పాటు చేశారని నిలదీశారు. మేమంతా ధా న్యం ఈ గ్రామం నుంచి మరో గ్రామానికి తీసుకొని రావాలంటే ఎన్ని ఇబ్బందులు ఉంటాయని, ఖర్చుతోపాటు అక్కడ ధాన్యం కాపాడుకోవడానికి నానా అవస్థలు పడాల్సి వస్తుందని ఆరోపించారు. వర్షం వస్తే దిక్క తోచక ధాన్యాన్ని వదిలేయాల్సి వస్తుందని ఆ గ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై తాసీల్దార్ శేఖర్ ఉన్నతాధాకారులతో చర్చించినట్లు తెలిపారు. ఘటనా స్థలం వద్ద వాహనాలు నిలిచిపోవడంతో వాహనదారులు రైతులతో వాగ్వాదానికి దిగారు. రైతుల సమస్యను వివరించడంతో మిన్నకుండిపోయారు. అంతలోపే ఎస్సై శ్రీనివాసులు సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. రైతులతో చర్చించి సమస్య ఉంటే తాసీల్దార్‌తో మాట్లాడాలని, నేను కూడా తాసీల్దార్‌తో మాట్లాడుతానని సర్దిచెప్పడంతో వాహనాల రాకపోకలను వదిలేశారు. ఈ విషయంపై తాసీల్దార్ రైతులతో ఫోన్‌లో మాట్లాడుతూ.. సమస్యను జిల్లా అధికారులతో చర్చించామని, ఉన్నతాధికారుల సూచన మేరకు లారీలు వచ్చే అవకాశం ఉన్నచోట గ్రామంలోనే ధా న్యం కొనుగోలు చేస్తామని, లేకుంటే ట్రాక్టర్లకు కూడా అనుమతి ఇస్తామని చెప్పడంతో శాంతించారు.

## 132కెవి సబ్‌స్టేషన్ రద్దు చేయాలని జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా ధర్నా

◆ జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా కన్వీనర్ కన్నారపు.పర్సు రాములు






**జనగామ నవభూమి ప్రతినిధి మే 06 :**జిల్లాలోని దేవరుప్పుల మండలం చిన్న మదూరు రెవెన్యూ గ్రామం రంబోజి గూడెం శివారులో నిర్మించనున్న 132 కెవి సబ్ స్టేషన్ నిర్మాణాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ సేద్యం చేసుకుంటూ జీవిస్తున్న 87 కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా సమక్షంలో శ్రీవేణుగోపాలస్వామిఫార్మర్స్అసోసియేషన్ ధర్నా నిర్వహించారు. మండలంలో వందల ఎకరాలలో అసైన్డ్ భూమి ఉందని 87 పేద దళిత కుటుంబాలు ఇక్కడ వ్యవసాయం చేసుకుని జీవిస్తున్నారన్నారు. వారి జీవితాల్లో మట్టి కొట్టొద్దని సబ్ స్టేషన్ ప్రజలకు ఉపయోగపడేదే కానీ దాన్ని వేరే చోటప్రాంతంలోనిర్మించాలన్నారు. ఇంతకుముందు పేదలకు ఇచ్చిన ప్రభుత్వ భూమిలో రైతులు సేద్యం చేసుకుంటూ కుటుంబాలను జీవనోపాధితో కాపాడు కు%శీ%టూన్నామని తెలిపారు. ఇట్టి భూమివిషయంపై పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాలయశస్విని రెడ్డి,నియోజక వర్గ కాంగ్రెస్పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల. ఝాన్సి రాజేందర్ రెడ్డిలు,జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపుకలెక్టర్లు. (రెవెన్యూ) ,రోహిత్ సింగ్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్, ఆర్డీవో కార్యాలయం,మండల తహశీల్దార్ అందాలు, పూర్వ. విచారణ. చేపట్టి నిరుపేద రైతుకుటు%శీ%బాలనుఅన్యాయంచేయకుండాఅదుకోగలరని వివిధ సంఘాలు కోరుతూవినతి పత్రాన్ని అందజేశారు.. ఈకార్యక్రమంలో జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా జిల్లాకన్వీనర్ కన్నారపు. పరశు రాములు,, హైకోర్టు అడ్వకేట్ సాదిక్ అలీ, సిపిఎం దేవర్పుల మండల కమిటీ నాయకులు సింగారపు రమేష్,గడ్డం యాదగిరి, కురుమ యువ చైతన్య సమితి కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గొరిగె నరసింహ కురుమ, జిల్లా బిఆర్ఎస్ యువజన నాయకులు వంగ అర్జున్ గౌడ్, శ్రీ వేణుగోపాల స్వామి ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మేడ సోమ నరసయ్య, ప్రధాన కార్యదర్శి పాలడుగు యాదగిరి, మహంకాళి మధు, దుబ్బాక శ్రీనివాస్, వంగజాల ఆరేందర్, నారపు బాల నరసయ్య, నాగరపు ఎల్లయ్య, బాశిపాక ఎల్లయ్య,గండి మల్లేష్,ఇటికాలమరియమ్మ, జీడి లక్ష్మి,మేడ హైమ,ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,ఈరెంటి విజయ్ మాదిగలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయం పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గొల్లపల్లి

### అభినందించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు




**అశ్వాపురం మే 6 నవభూమి:** పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు జన్మదిన సందర్భంగా మణుగూరు లోని ఎమ్మెల్యే ప్రజా భవన్ నందు యువజన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన అశ్వాపురం మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి నరేష్. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పాయం కు యువత ఎప్పుడూ వెన్నంటి ఉంటుందని, వారు యువతను ఎప్పుడూ ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకు వెళతారని, వారికీ నియోజకవర్గ ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని అన్నారు. అనంతరం గొల్లపల్లి నరేష్ చేసిన రక్తదానాన్ని ప్రోత్సహిస్తూ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆయన ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, పినపాక నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు సూరపురెడ్డి తరుణ్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు కనితి పద్మ, నియోజకవర్గ సీనియర్ నాయకులు గాదకేశవరెడ్డి మండల సీనియర్ నాయకులు ఓరుగంటి రమేష్ బాబు, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఖదీర్, మండల ఎన్ఎస్యుఐ అధ్యక్షులు హర్ష నాయక్, మండల నాయకులు తూము వీరరాఘవులు, మట్ట వీరభద్ర రెడ్డి, దోరేపల్లి నాగరాజు, బన్ను, తరుణ్, చైతన్య నాయుడు తదితరులు పాల్గొన్నారు

## కార్యదర్శులపై 'పంచాయతీ' భారం

### సంవత్సరం నుండి కేంద్ర, రాష్ట్రాల నుండి ఆగిన నిధులు

### ఎన్నికలు నిర్వహించకపోవడంతో కార్యదర్శుల ఇబ్బందులు





**జయశంకర్ భూపాలపల్లి/ మహాముత్తారం మే06 నవభూమి:** రాష్ట్రంలో గ్రామ పంచాయతీకి ఎన్నికల నిర్వహించకపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి పల్లెలకు రావలసిన నిధులు ఆగిపోయాయి. సంవత్సరం నుండి రాష్ట్రం నుంచి స్టేట్ ఫైనాన్స్ నిధులు రాక పంచాయతీల నిర్వహణ భారం కార్యదర్శులపై పడింది. నిధులు లేక పల్లెల్లో అభివృద్ధి పనులు చేసే పరిస్థితి లేదు కానీ, పారిశుద్ధ్య పనులు, తాగునీటి సరఫరా, ట్రాక్టర్ మెయింటెనెన్స,డీజిల్, ట్యాంకుల క్లోరినేషన్, బ్లీచింగ్, మోటార్ల రిపేర్ లాంటి పనులకు సెక్రటరీలు తమ జేబుల్లోంచి డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తుందని తెలియజేస్తున్నారు. అక్కడక్కడ మేజర్ గ్రామపంచాయతీలో అవసరమైనంత సంఖ్యలో పారిశుద్ధ్య సిబ్బంది లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు తెలియజేస్తున్నారు. పనులు నిలిచిపోకుండా ఉండేందుకు ప్రత్యేకంగా కూలీల నియమించి వారికి డబ్బులు చెల్లించడం కష్టంగా ఉన్నప్పటికీ కార్యదర్శులు పంచాయతీ భారాన్ని మోస్తూ వస్తున్నారు. ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు ఆరు నెలల నుండి జీతాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు తెలియజేస్తున్నారు. జిపి లో ఖజానా ఖాళీ అవడంతో దాదాపుగా సంవత్సరం నుండి పంచాయతీ సెక్రెటరీలు అతి కష్టం మీద నిర్వహణ భారాన్ని మోస్తూ వస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీలకు సంవత్సరం నుండి విడుదల కానీ నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వెంటనే విడుదల చేసి పంచాయతీల నిర్వహణలో కార్యదర్శులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.

## సింగరేణి తొలి సారి మహిళ ఉద్యోగులతో రెస్క్యూలో శిక్షణ



**కొత్తగూడెం మే 6 నవభూమి ప్రతినిధి:** శ్రీ ఇంక్లైన్ రెస్క్యూ స్టేషన్ లో కొత్తగూడెం రీజియన్ పరిధిలో ఉన్న కొత్తగూడెం, మణుగూరు, ఎల్లందు ఏరియాలలో పనిచేస్తొన్న మహిళా ఉద్యోగులతో సింగరేణి చరిత్రలోనే మొదటిసారిగా రెస్క్యూ శిక్షణకోసం పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో మహిళా ఉద్యోగులు వివిధ స్థాయిలలో పని చేయుచున్నారు ముఖ్యంగా నూతనంగా జరిగిన రిక్రూట్మెంట్ లో అండర్ గ్రౌండ్ మైన్ లో కూడా వివిధ స్థాయి, హోదాలలో విధులు నిర్వహించుటకు మహిళా ఉద్యోగులు సింగరేణి సంస్థ లో చేరడమైనది. ఈరోజు ఈ మహిళా ఉద్యోగులతో కొత్తగూడెం రీజియన్ పరిధిలో ఉన్న కొత్తగూడెం, మణుగూరు, ఎల్లందు ఏరియాలలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులతో సింగరేణి చరిత్రలోనే తొలిసారిగా రెస్క్యూ ట్రైనింగ్ కు ఆసక్తిగల వారితో పద్మావతి ఖని, కొత్తగూడెం ఏరియా, కొండాపురం మైన్, మణుగూరులలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులతో రెస్క్యూ ట్రైనింగ్ టీం కొరకు శిక్షణ పరీక్షలను నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని రెస్క్యూ శిక్షణకు సిద్ధంగా ఉన్న మహిళా ఉద్యోగులకు శిక్షణ పరీక్షలను నిర్వహించి వారిని రెస్క్యూ ట్రైనింగ్ కు సిద్ధం చేస్తామని, రెస్క్యూ ట్రైనింగ్ ను పొందిన వారితో రెస్క్యూ ఆపరేషన్ అవసరమైన సందర్భాలలో వారితో రెస్క్యూ ఆపరేషన్లలో పాల్గొనడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎం (సేఫ్టీ) చింతల శ్రీనివాస్, ఎస్. ఓ. టు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా రక్షణాధికారి ఎం. వెంకటేశ్వర్లు, డాక్టర్. శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ రెస్క్యూ అనంతరామయ్య, ఇతర రెస్క్యూ సభ్యులు, రెస్క్యూ శిక్షణను పొందుటకు వచ్చిన మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.